

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రసాభసగా మారిన ఎంపి,ఎమ్మెల్యే,ఎస్పి ప్రోగ్రామ్

### ఏదైనా కళ్యాణ మండపంలో అయితే ఇలా ఉండేదా




**బుచ్చి డిసెంబర్ 3 ప్రభాతవార్త** విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాల యం ఆవరణంలో బ్యాటరీ సైకిళ్ళు పంపిణి కార్యక్రమం రసాభ సగా మారింది. వర్షాకాలం అని తెలిసి కూడా అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించకుండా ఎంపిడిఒ ఆవరణంలో వేదిక ఏర్పాటు చేశారు. అయితే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడిన వెంటనే, ఎంపి ప్రశంసంగం ప్రారంభం అయింది. వెంటనే వర్షం జోరందుకునింది. దీంతో వికలాంగులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షం దెబ్బకు తలా ఒక దిక్కుకు పరుగులు తీయగా వికలాంగులు మాత్రం ఎటు వెళ్ళ లేక షామియానాల కింద వర్షంలో తడుస్తు కుర్చిలు నెత్తిన పెట్టుకొని నానా ఇబ్బందులు పడ్డారు. ఈకార్యక్రమం బుచ్చిరెడ్డిపాళెంలో ఏదైనా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసి వుంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదని పలువురు విమర్శలు చేశారు.

## పేద కుటుంబాలకు సీఎం అండగా ఉంటారు

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎంపీ వేమిరెడ్డి




**నెల్లూరు రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** నిరుపేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అండగా ఉంటారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఆయన తన నివాసంలో అందించారు. నెల్లూరు నగరానికి చెందిన చెంబేటి అనిల్ బాబు అనే వ్యక్తికి 1 లక్ష 43 వేలు, చంద్రశేఖర్ అనే వ్యక్తికి సంబంధించి 98 వేల రూపాయల విలువైన చెక్కులను సదరు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారుల సమస్యలపై వెనువెంటనే స్పందించి చెక్కులు రిలీజ్ చేయడం అభినందనీయమన్నారు. బాధితులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆపదలో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామానికి చెందిన మన్నం పుల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,50,000 ఎల్ఓసీను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం నిధులు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య విషయంలో చాలా నిర్లక్ష్యం వహించరాదని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ఎంత ఖర్చు పెట్టడానికైనా సిద్దంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారుడు మన్నం పుల్లయ్య, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ముత్తుకూరు తహాశీల్దార్



**ముత్తుకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త** ముత్తుకూరు తాహసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ డిఎస్పీ శిరీష ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ముత్తుకూరు మండలానికి చెందిన వెంకటరమణయ్య అనే రైతు తన తల్లి కాంతమ్మకు సంబంధించిన పొలానికి అడంగల్‌లో సవరణలు చేసేందుకు ముత్తుకూరు తహాశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించారు. అడంగల్‌లో తప్పుగా పడిన నోషనల్ నంబర్‌ను తీసి ఖాతా నంబర్‌గా అప్డేట్ చేసేందుకు పాస్ బుక్కులు మంజూరుకు ముత్తుకూరు తహాశీల్దార్ బాలకృష్ణారెడ్డి రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ రైతు పొలం వివరాలను 1బి ఎక్కించేందుకు తహాశీల్దార్ బాలకృష్ణారెడ్డి లంచం డిమాండ్ చేశారు. దీంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసిబి డిఎస్పి శిరీష తహాశీల్దార్ లంచం తీసుకుంటుండగా వచ్చి పట్టుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఎవరైనా లంచం అడిగితే 9440440057, 9440446184 నెంబర్లకు ఫోన్ చేసి అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాలని ఏసిబి డిఎస్పి శిరీష తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్3, ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 9467 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 70.631టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు2000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.573 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## దివ్యాంగులకు అండగా విపిఆర్ పౌండేషన్ : ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి




**బుచ్చి డిసెంబర్ 3 ప్రభాతవార్త** ప్రజాసేవే తమ ప్రధమ కర్తవ్యమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని 107 మంది దివ్యాంగులకు విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్ళు పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో జరగగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు జిల్లా ఎస్‌పి మాటల మనిషి కాదని చేతల మనిషి అని ప్రశంసించారు. కృష్ణ కాంత్ లాంటి ఎస్‌పి మన జిల్లాలో ఉండడం మన జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. విపిఆర్ పౌండేషన్ నేతృత్వంలో 2017లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని ఫ్లోరైడ్ ప్రాంతంలో ప్రజలకు వాటర్ ప్లాంట్లు ఎంతో ఉపయోగ పడ్డాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు దివ్యాంగులకు అండగా విపిఆర్ పౌండేషన్ ఎల్ల వేళలా ఉంటుందని అన్నారు. ఒకే రోజు 107 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. విపిఆర్ పౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఇవన్ని కాకుండా విపిఆర్ పౌండేషన్ ద్వారా రైతులకు ఉచితంగా పంట కాలువలు కూడా తవ్విస్తున్నట్లు తెలిపారు. విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో భవిష్యత్తులో మరెన్నె కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో గంజాయి రూపు మాపేందుకు పోలీసు శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలో జనవరిలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్ళలో చేసుకుంటు వెళుతున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు దాతృత్వానికి నిర్వచనం వేమిరెడ్డి దంపతులు అని ఆమె కొనియాడారు. నియోజకవర్గ స్దాయిలో ఇంతమందికి ట్రైసైకిళ్ళు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో కోవూరు నియోజకర్గం అభివృద్దిలో అగ్రగామి అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చి మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య , జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ళ వైష్ణవి చీర్ల ప్రసాద్ యాదవ్, రాచూరు సత్యనారాయణ, పఠాన్ నస్రీన్, ఎంపిడిఒ శ్రీహరి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తాళ్ళ నరసింహస్వామి, మోర్ల మురళీ, భువనేశ్వరం మురళీకృష్ణా, గుత్తా శ్రీనివాసులు ,దుగ్గిశెట్టి హరినాద్, మినగల్లు నాయకులు రాము, సురేష్‌రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, యువత నాయకులు వింజం మహేష్ నాయుడు, దశరద్, కాగులుపాడునాయకులు శంకర్, నాయకులు నందకుమార్, జొన్నవాడ దేవస్దానం మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ గుబ్బా సురేష్, ఎంఇఒ దిలీప్‌కుమార్, పలువురు టిడిపినాయకులు జనసేన నాయకులు మాదవ్, ప్రసాద్, బిజెపినాయకులు పాల్గొన్నారు.

## పేరంట్ టీచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7వ తేదీన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్ టీచర్ కార్యక్రమాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పేరెంట్ టీచర్ మీటింగ్ కు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పిల్లలతో ఆహ్వానా లు పంపించడంతోపాటు ఉపాధ్యాయులు, వార్డెన్లు ఎస్ఎంఎస్ లు, ఫోన్లు ద్వారా సమాచారం అందించి తప్పనిసరిగా హాజరయ్యే విధంగా కోరావలన్నారు. అలాగే పూర్వ విద్యార్థులను ,ప్రజా ప్రతినిధులను కూ డా ఆహ్వానించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ నెల 5వ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. పాఠశాలల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఇఒపిఆర్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు , పాఠశాలల సిబ్బంది ,విద్యార్థులతో కమిటీని ఏర్పాటు చేసుకుని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సంబంధాలు బలపడతాయని, విద్యాభివృద్ధిలో స మాజం కీలకం కావాలని కలెక్టర్ అన్నారు. పేరంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసి తల్లి దండ్రులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. తొలుత డీఈవో ఆ ర్ బాలాజీ రావు పేరెంట్ టీచర్ మీటింగుకు సంబంధించి జిల్లాలోని పాఠశాలల్లో చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఉదయ భాస్కరరావు సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి, సీఈవో విద్యారమ, ఆర్ఐఓ శ్రీనివాసులు, డిపిఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో అధికారులకు ఎలాంటి అలసత్వం ఉండకూడదు

### జోరు వానలో కూడా పారిశుధ్యంను పరిశీలించిన మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 03,ప్రభాతవార్త :** నెల్లూరు నగరమేయర్ స్రవంతి జయవర్ధన్ నగరంలోని 46,47 వ డివిజన్ ల పర్యటన లో భాగంగా చిన్నబజార్,ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాలలో పర్యటించి అక్కడ జరుగుతున్నటువంటి పారిశుధ్య పనులను 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్ తో కలిసి పరిశీలించడంతో పాటు స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలను మంగళవారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం 47/1,47/2,47/3 సచివాలయాలు సందర్శించి సిబ్బంది పనితీరు,ప్రభుత్వ పథకాల అమలున పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో చిన్నబజార్కు ఒక ప్రత్యక స్తానం ఉంది వ్యాపారానికి కేంద్ర బిందువు 46,47 వ డివిజన్ కు సంబంధించి చిన్నబజార్,ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాలు. ఈ రోజు ఈ ప్రాంతం లో పారిశుధ్య పనులను పరిశీలించేందుకు ఇక్కడకు రావడం జరిగింది,స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్ గారితోట కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు. 46వ డివజన్ లోని స్థానికులు 200 మీటర్లు సైడ్ కాలువలు కావాలని అడగడంతో వెంటనే మేయర్ అధికారులను ఆదేశించి ఎస్టిమేషన్ వేసి త్వరితగతిన పనిచేయించాలని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ ఏలూరు మహేష్ మార్కెట్ స్థలం పరిశుభ్రతను చూపించి ఇలాగే ఉండాలంటే గేట్లు పెట్టించాలని కోరారు. జర నగరంలో ఎక్కడ కూడా పారిశుధ్య పనుల్లో ఎటువంటి లోపాటు ఉండకుండా నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా తీసుకున్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## స్వగ్రామంలో పూజలు నిర్వహించిన టిడిపినాయకులు కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డి

### నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకర్గం చేయడమే లక్ష్యం



**సంగం డిసెంబర్ 3 ప్రభాతవార్త :** నెల్లూరులో గడపగడపకు గిరిదర్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభం సందర్బంగా స్వగ్రామం అయిన పడమటిపాళెంలో మహాలక్ష్మమ్మ సన్నిధిలో ,బాబా మందిరంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలోనే కాదు నిరంతరం ప్రజల్లో ఉండడమే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, నాలక్ష్యం అని ఆయన తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చి భిక్ష పెట్టిన నెల్లూరు రూరల్ ప్రజల రుణం తీర్చుకోవడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకర్గంలో ప్రతి గడపలో ఉన్న కుటుంబసభ్యులు మాకుటుంబసభ్యులుగా భావించి వారి సమస్యలను పరిష్కారం మార్గం చూపనున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తు వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రతి ఇంటికి వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు,గ్రామస్తులున్నారు.

## మాదకద్రవ్యాల నుండి యువతను కాపాడుకుందాం



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** అడ్వాన్స్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కౌన్సిలింగ్ అండ్ హ్యూమన్ రిలేషన్స్ (ఏఐసిహెచ్‌ఆర్) ఆధ్వర్యంలో వ్యసనాలకు గురై ఆరోగ్యం పాలవు తున్న వారిని కాపాడటమే లక్ష్యంగా బైబిల్ ని ఆధారంగా చేసుకుని అనేకమైనా నూతన సూత్రములను నేర్పించడం జరిగినది. ఏఐసిహెచ్‌ఆర్ డైరెక్టర్ ఎం. టైటస్ నిర్మల్ కుమార్, మాట్లాడుతూ మూడు మాడ్యూల్స్‌ని విపులంగా చెప్పారు. వ్యసనములు కలిగిన వ్యక్తి స్వభావం, నడవడిక, లక్షణాలు. వ్యసనములు కల్గిన వ్యక్తి ని సంపూర్ణంగా మార్చుట ఎలా? శిష్యునిగా మార్చుటకు దిశగా తాగుడు, డ్రగ్స్, పోర్నోగ్రఫీ, గ్యాంబ్లింగ్, పొగత్రాగుట మొదలైన వ్యసనములతో యువత భవిషత్తును కోల్పోతున్నారని వారు తెలిపారు. దీని ద్వారా క్రైమ్ రేట్ పెరిగిపోతున్నాయని అన్నారు. వీరిని కాపాడడం మనఅందరి బాధ్యత అని చెప్పారు. ఈ వన్ డే సెమినార్‌కు 50 మంది పాస్టర్స్ నాయకులు హాజరైనారు. ఈ సెమినార్‌కి ముఖ్య అతిథులుగా పాస్టర్ మనోహర్, బ్రదర్ క్రాంతి, బ్రదర్ క్రిస్టోఫర్, రెవ్. విజయకుమార్ పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకు కిశోరి బాలికల వికాసం అత్యంత ఆవశ్యము

**– జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు**



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కిశోరి బాలికల వికాసం జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అధికారులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు మాట్లాడుతూ ఆడపిల్లలకు 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు అత్యంత విలువైనదని, ఈ సమయంలో వారు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు, సమాజం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత గా డిఆర్‌ఓ చెప్పారు. సోషల్ మీడియా, సినిమాల ప్రభావం బారిన పడకుండా ఆడపిల్లలను సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు నిర్దిష్ట లక్ష్యాల వైపు వారిని నడిపించాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల భద్రత, రక్షణకు అందరూ సమష్టిగా కృషి కృషి చేయాలన్నారు. ఇతర వ్యాపకాల పట్ల ఆకర్షితులు కాకుండా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను, మంచి చెడులను వారికి వివరించాలని సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి హేనా సుజన్ మాట్లాడుతూ ఐసిడిఎస్, మెప్మా, డి ఆర్ డి ఏ సిబ్బంది అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో ఆడపిల్లలకు పరిపూర్ణంగా అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా వారిని అప్రమత్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క బాలిక కూడా ఉన్నత విద్య వైపు అడుగులు వేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాలికలకు అవగాహన కల్పిస్తూ, మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం గిరిజన బాలికలు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఇది అందరి బాధ్యతగా ఆమె అన్నారు. డిఆర్‌డిఏపిడి నాగరాజు కుమారి మాట్లాడుతూ మన ఇంటి నుంచే బాలికలను ప్రోత్సహించాల్సిన ప్రక్రియ మొదలు కావాలన్నారు. బాలికలతో స్నేహపూర్వక వాతావరణం లో మెలగాలని, పాఠశాల, కళాశాలలో జరిగే అన్ని విషయాలను వారి నుంచి తెలుసుకొని తదనగుణంగా ఏ విషయాన్ని అయినా నిర్భయంగా బాలికలు చెప్పేలా వారిని తయారు చేయాలని సూచించారు. 18 ఏళ్లలోపు ఆడపిల్లల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయని, వారికి మంచి పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, మెప్మా పిడి రాధా, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, ఐసిడిఎస్, డిఆర్‌డిఏ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఉదయగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి స్థానిక ఎంపీపీ పాంశాలోలని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గవర్నమెంట్ హైస్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బాల కేశవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల విద్యార్థుల గురించి మాట్లాడుతూ వాళ్లని ప్రేమతో చూడాలని చెప్పడం జరిగింది. ఉనత్న శిఖరాలకు ఎదగగలరు మనం ప్రోత్సహిస్తే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు షేక్ షబ్బీర్, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎన్.రమణ, ఉపాధ్యాయులు రామకృష్ణ, నరసిం హ, ఐఈఆర్పీలు శివనందిని, సుభాష్‌చంద్రబోష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలు డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బాలకేశవులు బహుమతులు ప్రధానం చేయ డం జరిగింది.

## పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం , జమ్మిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. దీని వలన ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు రైతులకు నష్టపరిహారం అందించేందుకు అవకాశం ఉంటుం దన్నా రు. ఈ పథకంలో కౌలు రైతులు కూడా అర్హులేనన్నారు. ఇటువంటి మంచి పథకాన్ని రైతు పూర్తిస్థా యిలో ఉపయోగించుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ మేనేజర్ కె. రామతేజ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ వేసేందుకు ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారికి అవసరమైన మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా మొదటి నాలుగు సంవత్సరాలకు హెక్టార్‌కు 4 వేలు చొప్పున ఎరువులు , ఇతర ఖర్చులకు రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే ఈ నాలుగు సంవత్సరాల పాటు రైతులు ఈ ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు కూడా వేసుకోవచ్చున్నారు. ఆయిల్ ఫామ్ పండ్లు టన్ను ధర 19,050 రూపాయలు ఉందని, ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చాద్విక, రైతులు లక్ష్మీనరసారెడ్డి, తదితరులు ఉన్నారు.

## పటిష్టభద్రతా ఏర్పట్ల మధ్య రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు



**బిట్రగుంట,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే ట్రేడ్ యూనియన్ల(సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అండ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్) ఎన్నికలు 04.12.2024 నుండి 06.12.2024 వరకు జరుగుతాయని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ ఐ మహేంద్రబాబు తెలిపారు. దీనికి సంబంధించి.బిట్రగుంట రైల్వే స్టేషన్‌ను బూత్ నంబర్ 15 గా కేటాయించారు మరియు ఓటింగ్‌కు స్థలం సిసిసి/ఆఫీస్/బిట్రగుంట రైల్వే స్టేషన్.ఈ ఎన్నికలలో,బిటిటిఆర్ రైల్వే స్టేషన్‌లోని రన్నింగ్ స్టాఫ్(ఎఎల్‌సి/టిఎమ్‌ఆర్) తో సహా మొత్తం 850 మంది రైల్వే ఉద్యోగులు పాల్గొని,ఈ రోజుల్లో 08:00 గంటల నుండి 18:00 గంటల మధ్య తమ ఓటు వేస్తారు.ఈ విషయంలో,ఎస్ ఐమహేంద్రబాబు ట్రేడ్ యూనియన్ నాయకులు/బిట్రగుంటకు కాల్ చేసి,కౌన్సిలింగ్ చేసి,చట్టపరమైన పరిణామాలను వివరించాను మరియు 04.12.2024 నుండి 06.12.2024 వరకు ప్రారంభమయ్యే ట్రేడ్ యూనియన్ ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ కార్యకలాపాలు చేయవద్దని

## వర్ల విశ్వనాద్ ట్రస్టులో సేవా కార్యక్రమాలు



**కలువాయి డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వర్ల విశ్వనాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టులో మంగళవారం పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. వర్ల విశ్వనాద్ 27 వ జయంతి సందర్బంగా పేదలకు దుప్పట్లు పలు రకాల తినుబండారాలను పంపిణి చేశారు. మద్యహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు,చైర్మన్ పర్లకొండయ్య సభ్యులు వర్ల మల్లికార్జున,కండె ప్రసాద్, నాగినేని సురేష్‌నాయుడు, పి వెంక టయ్య, చెంచయ్య, షేక్ సుభాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలన



**దుత్తలూరు,డిసెంబర్ 3,ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో నీట మునగిన పంటలను మండల వ్యవసాయాధికారి ఎన్.వెంకట సుబ్బారెడ్డి పరిశీలించారు. మండలంలోని నందిపాడు,దుత్తలూరు గ్రామాల్లో ఇటీవలే రైతులు శనగ పంటను వేయగా ఆ పంట కాస్తా వర్షాలకు నీట మునిగిపోవడంతో వ్యవసాయాధికారులు పరిశీలించారు. మండలంలో 5 గ్రామాల్లో 330 హెక్టార్లలో శనగ పంటను రైతులు సాగుచేసు కుంటున్నారని ఎవో వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. తుఫాన్ ప్రభావంతో అధికంగా వర్షాలు పడడంతో శనగలు మొలకెత్తుతాయ లేదా అని రైతులు దిగాలు పడుతున్నారు.

## రైతులకు అండగా జలదీక్ష చేపట్టిన రామిరెడ్డి కృష్ణారెడ్డి



**కావలిరూరల్, డిసెంబర్03 ప్రభాతవార్త :** బంగాళాతంలో ఏర్పడిన వాయిగుండం తుఫాన్‌గా మారి కావలి మరియు పరిసం ప్రాంతాల్లో గత అయిదురోజులుగా కురిసిన భారీవర్షాలకు పంటపొలాలు చెరువులను తలపిస్తూ పలుచోట్ల రైతులు నాటుకున్న నారుమళ్లు నీటమునిగి ఎందుకూపనికిరాకుండా పోయినందున వారికి అండగా రాష్ట్ర రైతుసంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం కావలి పరిసరప్రాంతమైన వెంగాయగారిపాళెంలో నీటమునిగిన వరినాట్లను పరిశీలించి రైతులకు జరిగిన నష్టానికి చలించిపోయి రైతుల శ్రేయస్సుకోసం అక్కడే నీటమునిగిన వరినారుమళ్లమధ్య కూర్చొని జలదీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడారు. కావలి పెద్దచెరువు చివరిఆయకట్టుభూములు అయిన వెంగాయగారిపాలె పొలాలు భారీవర్షాలకు నీటమునగడమేకాకుండా రైతులు ఎంతో శ్రమించి వేసుకున్న నారుమళ్లు నీటమునగడం జరిగిందని తెలియచేశారు. ఒకసారి నారుపోయడం జరిగిందని దెబ్బతిన్నదని, మరలా నారుపోయడం జరిగిందని మరలా దెబ్బతినడం జరిగిందని ఈ విధంగా అయితే, సన్న, చిన్నకారురైతులు ఎంతో నష్టపోయి అప్పులబాధలు భరించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని తెలియచేశారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రైతుబిడ్డ అని రైతుల శ్రేయస్సుకోసం నిరంతర పాటుపడే వ్యక్తిఅని ఆయన ఇరిగేషన్‌శాఖవారికి తెలియచేసి నారుమళ్లలో ఉండేనీటిని బయటకు పంపించే విధంగా చర్యలుచేపట్టాలని తెలియచేశారు. గతంలో కావలి పెద్దచెరువులో నీళ్లు ఉంటే చెన్నాయపాళెంకు కాలువత్రవ్వితే జలదీక్ష చేపట్టడంతో ఇరిగేషన్ అధికారులు, జిల్లా అధికారులు కలుగచేసుకుని కాలువను పూడ్చడం జరిగిందని తెలియచేశారు. అదే విధంగా రైతుల శ్రేయస్సుకోసం జలదీక్ష చేపట్టడం జరిగిందని తెలియచేశారు. తప్పనిసరిగా పంటపొలాల్లో ఉన్న నీటిని బయటకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**కందుకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎం.వెంకట జానికి రామ్ సూచించారు. మంగళ వారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ కే.సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జానకీ రామ్ మాట్లాడుతూ దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మహనీ యులను స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి బి.విజయ్ బాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులమని నిరుత్సాహపడవద్దని, వికలత్వం అనేది శరీరానికి తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని సూచించారు. సమాజంలో దివ్యాంగుల అందరితో పాటు సమానమేనని, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులకు అండగా ఉంటాయన్నారు. ఎంఈఓ కే.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటుగా భవిత కేంద్రాలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వివి సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగులకు హక్కులు- చట్టాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన దివ్యాంగ చిన్నారులందరికి ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పి.సంపత్ కుమార్, ఎం.మనోహర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహమూర్తి, కే.శ్రీదేవి, ఆర్.వేదవతి, ఐఈడీఎస్‌ఎస్ ఏసుదాసు, ఐఈఆర్టీలు కూనం ఉదయలక్ష్మీ, ఆర్.కోటేశ్వరరావు, సీఆర్పీలు ఎం.వెంకట రమణారెడ్డి శ్రీనివాసరావు, ప్రతిభ, ఎంఆర్సీ సిబ్బంది కీర్తి, రాగమ్మ, శ్రీలక్ష్మీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.




## అకాల వర్షంతో రైతులు బెంబేలు



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాట్లు వేసిన రైతులు వర్షపునీరు చేరడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీల్లోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. సిమెంట్ రోడ్లు సైతం పొంగి ప్రవహించి పాదాచారులకు సైతం ఇబ్బందులు కలుగజేశాయి.

## ప్రొఫెసర్ చంగయ్యపై బజరంగ్ దళ్ గుండాల దాడిని ఖండించండి



**ఉలవపాడు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** శ్రీ తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ చంగయ్యపై బజరంగ్ దళ్ గుండాలు దాడి చేయడాన్ని ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్ తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ చంగయ్యపై దాడి చేసిన బజరంగ్ దళ్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకుల ఫ్యాక్షనిజం కొనసాగుతున్న రాయలసీమ ప్రాంతంలో హిందూ ఫాసిస్ట్ శక్తులు విస్తరించి దళితులపై దాడులకు తెగబడుతున్నారని, అందులో భాగంగానే ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ చంగయ్యపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాదు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరిస్తున్న మనువాద ఫాసిస్టు విస్తరణకు ఇది హెచ్చరిక అని అన్నారు. అందువలన దళిత ప్రజాస్వామ్య ప్రజా సంఘాల కమ్యూనిస్టు విప్లవ శక్తులు ఐక్యంగా మనువాద హిందూ మతోన్మాద గుండాల దాడులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

## భారతరత్న తొలిరాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు



**కావలి, డిసెంబర్03 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధులు తొలిరాష్ట్రపతి బాబు రాజేం ద్రప్రసాద్ ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయుడని కావలి లోక్‌అదాలత్ సభ్యులు యం. మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని నారాయణ ఉన్నతపాఠశాల ఆవరణంలో మంగళవారం స్వర్గీయ మాజీ రాష్ట్రపతి భారత రాజ్యాంగపరిషత్ చైర్మన్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 140వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. నారాయణ ఉన్నతపాఠశాల ఎజియం భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డాక్టర్ బాబు రజేంద్రప్రసాద్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలో ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** తహసీల్దార్ కార్యాలయానికి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారి వారి పరిధిలో వచ్చిన అర్జీలను నిశిత పరిశీలన చేపట్టి వాటికి తగు పరిష్కారం చూపేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే నాజర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, ఆర్ఐ రాకేష్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సుధా, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## వరకట్న వేదింపు మరణం కేసులో ముద్దాయిలకు 7 సంవత్సరాలు జైలు శిక్ష

**ముత్తుకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ముత్తుకూరు గ్రామం, ఓం నగర్ కు చెందిన గొల్లపూడి విజయ్ కుమార్, గొల్లపూడి విజయలక్ష్మి (తల్లి) చల్లా అర్చన (అక్క) లకు 7 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విదిస్తూ స్పెషల్ జడ్జ్ ఫర్ ట్రైల్ అఫ్ క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్ కమ్ 8 వ అదనపు జిల్లా జడ్జ్ బి. గీత తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే కృష్ణా జిల్లా, పెదపారుపూడి మండలం, భూషణగుళ్ళ కాపురస్థుడు అయిన యాదవ కులానికి చెందిన గోరిపర్తి వీరకుమారి భర్త లేట్ కోటేశ్వర రావ్ రెండవ కుమార్తె అయిన విజయలక్ష్మి, వయస్సు (21) గొల్లపూడి విజయకుమార్‌కు 2014 మే నెలలో ఇచ్చి పెద్దల సమక్షంలో కట్నకానుకలు ఇచ్చి వివాహము జరిపించినారు. పెండ్లి అయిన 20 రోజుల వరకు బాగా వుండి, తరువాత అదనపు కట్నం కోసం వేధించి తేది 2016 ఏప్రిల్ 10న మృతురాలు విజయలక్ష్మి ముత్తుకూరు ఓం నగర్‌లో కాపురము ఉంటున్న ఇంటిలో కిరోసిన్ పోసుకొని తగలబడి చనిపోయినది. మృతురాలు తల్లి వీర కుమారి ముత్తుకూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. కేసును అప్పటి నెల్లూరు రూరల్ డిఎస్పి కె.తిరుమలేశ్వర రెడ్డి దర్యాప్తు చేసారు. విచారణలో పై ముగ్గురిపై నేరము రుజువు అయింది. ప్రాసిక్యూషన్ తరపున పిపి ప్రసాద్ కేసును వాదించారు.

## ఫైలేరియా పరీక్షలు పక్కాగా చేయాలి



**నెల్లూరు, డిసెంబర్ 3, ప్రభాత వార్త-వైద్యం :** వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. ఎక్కడబడితే అక్కడ ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలబడిపోతుంది. ఈ నేపధ్యంలో దోమల వల్ల కలిగే ఫైలేరియాను నిర్మూలించేందుకు రాత్రిపూట రక్తనమూనాలు పక్కాగా సేకరించి నాణ్యంగా రక్త పరీక్షలు చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు. మంగళవారం ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల పరిధిలో పని చేస్తున్న 115 మంది ఎల్లకు నగరంలోని వైద్యశాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఏ ఒక్కరికి ఫైలేరియా వచ్చిన వారి కుటుంబ సభ్యులంతా జీవిత కాలం బాధపడుతున్నారు. అందువల్ల ఈనెల 9వ తేదీ వరకు ప్రత్యేకంగా ముందస్తు సర్వే చేసి రాత్రి 8గంటల నుంచి 10 గంటల లోపు 20 సంవత్సరాలు పైబడిన వారికి రక్త నమూనాలు సేకరించే పరీక్షలు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఫైలేరియా వ్యాధిని నివారించవచ్చన్నారు. అలాగేమలేరియా, డెంగ్యూ, క్షయకు సంబంధించిన పరీక్షలను వీలైనంత ఎక్కువమందికి చేసి ఆయా ప్రాంతాల్లో దోమల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్ వలీ, మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ, సహాయ మలేరియానివారణ అధికారి నాగార్జున రావు, సూపర్‌వైజర్లు, సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపిన కానిస్టేబుళ్లను అభినందించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్ 2024 లో ప్రతిభ చూపిన జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ ఈ కృష్ణ కాంత్ మంగళవారం పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో అభినందించారు. నవంబర్ 19 నుండి 21 వరకు శ్రీనగర్ లోని ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం నందు సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్2024 ను నిర్వహించగా, అండర్ 95 పెన్ కాక్ సిలాట్ లో సిల్వర్, అండర్ 110 పెన్ కాక్ సిలాట్ లో పీసీలు చరణ్ తేజ, రాజశేఖర్ లు. బ్రాంజ్ పతకాలు సాధించి నెల్లూరు పోలీసుల సత్తా చాటారు. అంతేకాకుండా 25 వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ మీట్ 2024 నవంబర్ 16 నుండి 22 వరకు నాగాలాండ్ లో దేశవ్యాప్తంగా పోలీసులకు నిర్వహించగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ బిగిల్ టీంతో కలిసి బ్రాంజ్ మెడల్ సాధించిన నెల్లూరు పోలీస్ కానిస్టేబుల్ వి.పుల్లయ్యను కూడా ఎస్పీ అభినందించారు. స్పెషల్ పార్టీకి చెందిన ఏ ఆర్ కానిస్టేబుల్ కె.చరణ్ తేజ అండర్ 95 పెన్ కాక్ సిలాట్ విభాగం నందు రెండవ స్థానం సాధించగా, కందుకూరు రూరల్ స్టేషన్ లో విధులు నిర్వహించే రాజశేఖర్ అండర్ 110 పెన్ కాక్ సిలాట్ విభాగంలో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారులు బాగా తర్ఫీదు పొందాలని, తదుపరి నిర్వహించే క్రీడలలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారులు పాల్గొనగా అందరికీ బహుమతులు రావడం విశేషం.

## బెల్ట్ షాప్ నిర్వాహకుల అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** నగరంలోని టైలర్ కాలనీ వద్ద అక్రమముగా మద్యం అమ్ముతున్న షేక్ మహబూబ్ బాష అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 14 మద్యం సీసాలను, కొత్త కాలువ సెంటర్ వద్ద తుమ్మల కార్తిక్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 15 మద్యం సీసాలను స్వాదీనము చేసుకొని వారి పై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్‌ఆర్‌లో నైపుణ్య శిక్షణ అంశాలపై శిక్షణా కార్యక్రమం



**కందుకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ అను అంశంపై మంగవారం అవగాహన సదస్సు జరిగింది. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేసి రిటైర్డ్‌అయిన డాక్టర్ వణుకూరి శ్రీనివాసరావు ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ అంశాలకు సంబంధించిన అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ శిక్షణ నైపుణ్యాలు ఉపాధి అవకాశాలపై వారు కూలంకుషంగా విద్యార్థులతో చర్చించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మాధ్యమంగా అందించబడుతున్న వివిధశిక్షణా కార్యక్రమాలు విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయుక్తంగా ఉంటాయని తెలియజేశారు. డిగ్రీ విద్యార్థులలో ఫైనలియర్లో ఆరో సెమిస్టర్‌లో చేయాల్సిన లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌ను వేదికగా చేసుకుని ఎంఎస్ ఆఫీస్, జావా, సీ ++, మెడికల్ కోడింగ్, మిషన్ లెర్నింగ్ వంటి వివిధ అంశాలలో స్కిల్స్, టెక్నిక్స్ నేర్చుకుని లబ్ది పొందాలని తెలియజేశారు.

## వర్షాలకు ప్రభావితమైన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**పొదలకూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని ఫెంగల్ తుఫాను కారణంగా కలసిన వర్షాలకు ప్రభావితమైన పంటలను పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండు గ్రూపులుగా ఏర్పడి మండలంలెపి అన్ని గ్రామాల నందు పరిశీలించడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు నుండి లలితా శివజ్యోతి, కిరణ్ (సైంటిస్ట్), పొదలకూరు ఎఆర్ఎస్ నుండి సురేఖ (సైంటిస్ట్) గ్రూపు 1 గా ఏర్పడి ఇసుకుర్తి - ముదిగేడు, పొదలకూరు, అమ్మవారిపాలెం అయ్యగారిపాళెం, ప్రభగిరిపట్నం, నందివాయ గ్రామాలను సందర్శించి మినము, పెసర పంటల నందు వర్షాభావానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, మారుతిదేవి, వ్యవసాయాధికారి మదురిమ, ఎఆర్ఎస్ పొదలకూరు నుండి హసేనాబేగం (సైంటిస్ట్) మండల వ్యవసాయాధికారి ఎ. వాసు, రెండు గ్రూపు 2గా ఏర్పడి కోడేరు, మెంగళ్ళూరు, ఊచపల్లి, అంకుపల్లి, వావింటపర్తి, పులికొల్లు, ఆర్‌వై పాళెం గ్రామాల నందు మినుము, పెసర, వరి పంటలను పరిశీలించారు. నీరు నిల్వగల పొలాల నందు వెంటనే చేపట్టాల్సిన సత్వర చర్యలను రైతులకు సూచించారు.

## ఎన్‌ఏయస్ పరీక్షలను క్రమబద్ధంగా నిర్వహించాలి



**కావలిరూరల్, డిసెంబర్03 ప్రభాతవార్త :** నేడు జరగబోవు ఎన్ఏఎస్ పరీక్షలను క్రమబద్ధంగా నిర్వహించాలని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాలను సందర్శించి నేడు జరగబోవు ఎన్ఏఎస్ పరీక్షలను క్రమబద్ధంగా నిర్వహించే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందితో చర్చించి వారికి తగిన సూచ నలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థినులతోకూడా సంభాషించి పరీక్షలయొక్క ప్రాధాన్యతను తెలియచేయడం జరిగింది. పరీక్షల నిమిత్తం సిఆర్ఎంటిలను కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలియచేశారు. డిఈఓ ఆదేశాలను తెలియచేస్తూ ఈ నెల 7వతేది జరగబోవు మెగా పిటిఎం గురించి విద్యార్థులకు తెలియచేసి వారి తల్లిదండ్రులను తప్పకతీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నటువంటి విద్యార్థినులకు, వారితల్లిదండ్రులకు మధ్యాహ్నభోజనపథకంనందు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యానికి తెలియచేయడం జరిగింది.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**లింగసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను మండల కేంద్రమైన లింగసముద్రంలోని భవిత కేంద్రంలో ఐఈఆర్టీలు సుప్రియ, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లింగసముద్రం ఎంఈఓ-2 ఎంవీ శివకుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ కోసం భవిత కేంద్రాల ద్వారా తగిన విద్యాభ్యాసం అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కండలేరు నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ఒకే రాష్ట్రంలో సోమశిల ముంపు నిరుద్యోగులకు మేలు జరిగేలా కండలేరు ముంపు నిరుద్యోగులకు అన్యాయం జరిగేలా జలవనరుల శాఖలో ద్వంద ప్రమాణాలు అమలవుతున్నాయని నెల్లూరు డిఆర్ఓ ఉదయ భాస్కర్ కు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు జీవో నెంబర్ 480/87ను అనుసరించి జలాశయాలలో నిరుద్యోగులు మేజర్ అయిన తర్వాత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఉంది జీవో నెంబర్ 11606/2010 ప్రకారం గ్రామాలు ముంపునకు గురి అయ్యే సమయానికి మేజర్లైన అవార్డుదారులకు మాత్రమే ఉద్యోగ సదుపాయం కల్పించాలని ఉంది. అయితే సోమశిల జలాశయ ముంపు వాసులకు మాత్రం 7321/2013 ప్రత్యేక జీవో విడుదల చేసి అవార్డు దారులుకు ముంపు నిరుద్యోగ జాబితా 9800 మందితో ప్రత్యేకంగా ప్రభుత్వం తయారు చేసింది. కండలేరు ముంపు వాసులకు మాత్రం ప్రస్తుతానికి అర్హులైన వారి ముంపు నిరుద్యోగ జాబితాకు ప్రభుత్వం ఆమోదం తెలపడం లేదు సోమశిల జలాశయ ముంపు వాసులుకు ఏ విధంగా ప్రయోజనం కలుగుతుందో అదే విధంగా కండలేరు జలాశయ ముంపు వాసులకు కూడా అమలు చేయాలని మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, అల్లూరు నాగేంద్ర సింగ్, కళ్ళు భాస్కర్, ఏవి సుబ్బయ్య, మురగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొండి



**వరికుంటపాడు, డిసెంబర్ 3,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వరికుంటపాడు కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల ంలోని తిమ్మారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం బుర్రకథ,మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం ద్వారా 436 రూపాయలతోనే జీవిత భీమా సౌకర్యం కల్పిస్తుందని,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కేవలం 20 రూపాయలతోనే ప్రమాద భీమా ను అందించడం జరుగుతుందన్నారు.అటల్ పెన్షన్ యోజన పథకం కేవలం 210 రూపాయలు కడితే ప్రతి నెల 5 వేల రూపాయల పెన్షన్ పొందవచ్చని తెలిపారు.అలాగే మాలిక మంగారు భవితకు అనేక పథకాలు ఉన్నాయని కాబట్టి ప్రజలందరూ ఈ పథకాలను సద్వినీయోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమములో బ్యాంకు సిబ్బంది,కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను అప్రమత్తం చేసిన ఆర్‌డిఒ



**ఆత్మకూరు,డిసెంబర్3,ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు డివిజన్‌లోని పలు మండలాల్లో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులను నిరంతరం అప్రమత్తం చేస్తూ ఎక్కడికక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త వహించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోకురుస్తున్న వర్షాలకు వాగులు, వంకల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎక్కడైనా వాగులు పొంగే చోట రాకపోకలను కొనసాగించకుండా నిలుపుదల చేయాలని సూచించారు. సోమశిల జలాశయ అధికారులతో మాట్లాడుతూ నీటి ప్రవాహం నీటి నిల్వ గురించి వివరాలు సేకరిస్తూ దిగువకు నీరు వదిలే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సోమశిల జలాశయం పెన్నానది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని వర్షపరిస్థితిని జిల్లా కలెక్టర్‌కు తెలియపరుస్తూ వారి సూచనలను ఆర్‌డిఒ తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో అన్ని ప్రాంతాల పరిస్థితిని తెలుసుకుంటున్నామని ఆర్‌డిఒ తెలిపారు.

## ఈ నెల 5న ప్రత్యేక విద్యుత్ అదాలత్



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ డివిజన్ కోవూరు ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి తెలిపారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాలెం మండలం 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణంలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం1.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విద్యుత్ అదాలత్‌లో కోవూరు ట్రాన్స్‌కో సబ్‌డివిజన్ పరిధిలోని కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, నార్తు రాజుపాలెం, విడవలూరు, ఊటుకూరు, ఇందుకూరుపేట, కొత్తూరు, మైపాడు, ముదివర్తి సెక్షన్‌లకు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , ఆయా ప్రాంత ప్రజలు తమ సమస్యలను రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటికి తగు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో రిటైర్డ్ జడ్జి చైర్‌పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక స్యులు కె. రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీకుమార్‌లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## మండల విద్యా కార్యాలయానికి చేరుకున్న ప్రోగ్రస్ కార్డులు




**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి విద్యార్థులకు ఈ నెల 7వ తేది పేరెంట్స్ , టీచర్ కమిటీ సమావేశంలో ప్రోగ్రస్ కార్డులు అందజేసేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు మంగళవారం మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రానికి 5183 కార్డులు చేరుకున్నాయి. వీటన్నింటిని సంబంధిత ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు అందజేసేలా మండల విద్యాశాఖ అధికారి రహీమ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతం కంటే భిన్నంగా ఈ సారి ప్రోగ్రస్ కార్డులను ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించింది.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు




**చేజర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త :** రైతులు పంటలు సాగు చేసేటప్పుడు వ్యవసాయశాఖ అధికారులు సూచన మేరకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సత్యవాణి పేర్కొన్నారు. చేజర్ల మండలంలోని వావిలేరు ఏటూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతు వ్యవసాయశాఖ వాటి అనుబంధ శాఖలపై అవగాహన కలిగించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.రైతులు అధిక యూరియా వాడడం వల్ల పంటలకు తెగుళ్ళు ఎక్కువగా సోకుతాయని తెలియజేశారు. వ్యవసాయ అధికారుల సూచన మేరకు యూరియాను వాడాలని తెలిపారు. వరిసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నారుమడులు రైతులు ఎప్పుడు వేసుకోవాలో యాజమాన్య పద్ధతులపై తెలిపారు. పంటలకు సోకే తెగుళ్ళు నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలియజేశారు. వరి ,మినుము, పెసర, పచ్చశనగ పంటలు సాగు చేసే రైతులు ఇన్సూరెన్స చేయించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో పొదలకూరు వ్యవసాయశాఖ ఏడిఏ శివనాయక్,వ్యవసాయ కార్యాలయం ఏడి ఏ నర్సోజిరావు,మండల వ్యవసాయశాఖ అధికారి శశిదర్, వావిలేరు,ఏటూరు గ్రామ సర్పంచ్‌లు గోనుగుంట రాంబాబు కే నాగ భూషణమ్మ వ్యవసాయశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**ఇందుకూరుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు మండలంలోని జగదేవిపేటలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్, అమృత ధారా, విద్య, వైద్యం అంటే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకూరుపేట మండలంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 32 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డుకు వృద్ధాప్య పెన్షన్‌కు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల రవీంద్ర నాయుడు, పొన్నెబోయిన చెంచుకిషోర్ యాదవ్, కూకటి వెంకటేశ్వరరెడ్డి, బొల్లినేని రవినాయుడు, అవ్వారు ఏడుకొండలు, కొండూరు సుధాకర్‌రెడ్డి, మండల తహశీల్దార్, ఎంపీడీఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల దినోత్సవం



**వింజమూరు, డిసెంబర్3,ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మధుసూధన్‌రెడ్డి, ప్రధానో పాధ్యాయుడు సి.హెచ్.మాలకొండయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు, దివ్యాంగుల పిల్లలు సకలాంగులతోపాటు పోటీ పడగలరని వారికి సరైన సౌకర్యాలు అందిస్తే మరో అడుగు ముందుకు వేయగలరన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వారిని చులకనగా చూడకుండా మనతోపాటు సమాన భావంతో చూడాలన్నారు. దేశంలో ఎంతోమంది వికలాంగులు, దివ్యాంగులు ఉన్నతశిఖరాలను అధిరోహించారన్నారు. కావున శరీర అవయలోపం ఉన్నంత మాత్రాన వారిలో సామర్థ్యం లేదని మనం ఊహించరాదన్నారు. వారిని తగిన విధంగా ప్రోత్సహించి ,వారిలోని నైపుణ్యాన్ని ప్రదర్శించేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు అబ్దుల్ సలాం, వాటర్ బాటిల్స్‌ను అందించగా మరో ఉపాధ్యాయుడు బాలాజీ టిఫిన్ బాక్సులను అందించారు. ఈకార్యక్రమంలో ఐఆర్‌టియు ఉపాధ్యాయులు మధు, జిలానీబాషా, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థాయిమర్చి మందాకృష్ణను దూషించడంతగదు..! మహాసేన రాజేష్‌కు హెచ్చరికలు..!!




**కావలి, డిసెంబర్03 ప్రభాతవార్త :** స్థాయిమర్చి మందాకృష్ణమాదిగను విమర్శించడం మహాసేన రాజేష్‌కు తగదని ఆల్‌ఇండియా బహుజ నసంఘ రాష్ట్రఅధ్యక్షులు దావులూరి శ్యామ్‌సన్ తెలిపారు. కావలి పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్బులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బహుజనసంఘ నాయకులు, నేతలు పాల్గొని మాట్లాడారు. మందాకృష్ణమాదిగను దూషించి, మాదిగల పిల్లల్ని విమర్శించిన మహాసేన రాజేష్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గతమంతా రాజేష్‌ను మనిషని అనుకున్నామన్నారు. అయితే, అర్థంపర్థంలేని మాటలు మాట్లాడడం ఏమాత్రం బాగోలేదన్నారు. సింహాలు, పులులని నీకునువ్వే జంతువులతో పోల్చుకుంటున్నావని తెలిపారు. నీ స్థాయికి తగినపదాలే వాడాలన్నారు. మందాకృష్ణమాదిగ గురించి మాట్లాడే అర్హత నీకులేదన్నారు. మూడు దశాబ్దాలుగా యాభైఎనిమిది కులాలను తనభుజాన వేసుకుని స్వార్థం లేకుండా ముందుకు నడిపిస్తున్న మందాకృష్ణమాదిగ ఎక్కడ, నువ్వు ఎక్కడ.. అంటూ ప్రశ్నించారు. ఎస్సీకులాలను అడ్డంపెట్టుకుని కొంతకాలం అధికారంలో ఉన్నపార్టీని మరికొంతకాలం ఇంకోపార్టీ నాయకులను దూషిస్తూ రాజేష్ కాలం గడుపుతున్నారని విమర్శించారు. 30 సంవత్సరాలనుండి ఏకధాటిగా పోరాటం చేస్తున్న మందాకృష్ణమాదిగను విమర్శించి మాల,మాదిగల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఆయనను కించపరచడం సహించేదిలేదన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత బహుజనసంఘం జిల్లా కార్యదర్శి నల్లగట్ల జార్జ్, పరుసు రమణయ్యలు మాట్లాడుతూ దళిత బహుజనసంఘం నుండి తాము రాజేష్‌ను తీవ్రంగా మందలిస్తున్నామని హెచ్చరించారు.

## విభిన్న ప్రతిభావంతులు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి..! కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్



**కావలి, నవంబర్03 ప్రభాతవార్త :** విభిన్నప్రతిభావంతులు వారి హక్కులు సద్వినియోగం చేసుకోవాలని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. కావలి మున్సిపాలిటి, మదర్‌థెరిస్సా విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులకు రకరకాల ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు కమీషనర్ శ్రావణ్‌కుమార్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆడ, మగ వివిధరకాల విభిన్న ప్రతిభావంతులు పొదుపుసంఘాల్లో చేరి మీ సంఘాలకు రుణాలుపొందాలన్నారు. ప్రభుత్వం సంక్షేమపథకాల్లో వారికికూడా కేటాయించినవాటిని వినియోగించుకోవాలన్నారు. మరిన్ని రుణాలు పొంది ఆర్థికపరంగా బలోపేతం చేయడంలో మెప్మాసిబ్బంది అండగా ఉంటారన్నారు. మదర్‌థెరిస్సా విభిన్న ప్రతిభావంతుల సమాఖ్యను బలోపేతంచేసి వారి ఎదుగుదలకు మెప్మాసిబ్బంది ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ఈ సమాఖ్య పొదుపును సక్రమంగా కట్టుకుంటూ ప్రతినెలా సమాఖ్యసమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ జె.భారతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు కిరణ్‌కుమార్, శైలమ్మ, రీనా ఎలిజబెత్, లక్ష్మీప్రసన్న, సునీత, కంప్యూటర్ ఆపరేటర్స్ బైరాగిరెడ్డి, ఖాజారంతుల్లా, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వాన పత్రికలు విడుదల



**బుచ్చి డిసెంబర్ 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పాతకాశీపాళెంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిసెంబర్ 7 వ తేది జరిగే తల్లిదండ్రుల మెగా సమావేశానికి సంబందించి ఎంఇఒ 2 పి.వి రత్నం, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి,డైరక్టర్ తాళ్ళ నరసింహ స్వామి , ఉపాధ్యాయులు కృష్ణమోహన్ ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. ప్రతి తల్లిదండ్రికి ఈ ఆహ్వాన పత్రిక పంపిచనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. 7 వ తేది జరిగే సమావేశానికి తల్లిదండ్రులు తప్పక రావాలని వారు కోరారు.

## ఐఎంఏ అవార్డు గ్రహీతలకు కావలి రెడ్‌క్రాస్ సత్కారం



**కావలి,డిసెంబర్03ప్రభాతవార్త :** గుంటూరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో కావలి ఐఎంఏ ప్రతినిధులు మూడు విభాగాలలో అవార్డులు సాధించారు. దీనిని పురస్కరించుకుని కావలి రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. కావలి ఐఎంఏ రాష్ట్రస్థాయిలో ఉత్తమశాఖ, ఉత్తమకార్యదర్శి, ఉత్తమ సామాజికసేవ కార్యక్రమాల్లో అవార్డులు సాధించారు. డాక్టర్స్‌డే సం దర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 24గంటల్లో 1274 యూనిట్ల రక్తం సేకరించడంతోపాటు అ నాధపిల్లల చదువులకు సహకరించడం, ఉచితవైద్యశిబిరాల నిర్వహణవల్ల ఈ అవార్డులు లభిం చాయ న్నారు. జాతీయస్థాయి అవార్డుకు ఎంపికకావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ వి.గోపి, కోశాధికారి డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సతీష్, డాక్టర్ ఉషారాణి దంపతులను ఘనంగా సత్కరించారు. సన్మానగ్రహీతలు మాట్లాడుతూ ఈ అవా ర్డులను కావలి ప్రజలకు, రెడ్‌క్రాస్, రోటరీక్లబ్, జనవిజ్ఞానవేదిక, ఇతర సంస్థలకు అంకిత మిస్తు న్నామ న్నారు. కావలిలాంటి చిన్నపట్టణంలో తలసేమియా ఆసుపత్రి ఏర్పాటుకు రెడ్‌క్రాస్ పూనుకోవడంతో తమవ ంతు సహకారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియా డేకేర్ సెంటర్‌లో రక్తమార్పిడి చేయిం చుకుంటున్న చిన్నారలకు సన్మానగ్రహీతల చేతులమీదుగా మందులు, పౌష్టికాహారం అందచేశారు. ఈ కార్య క్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ జిల్లాసభ్యుడు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, తలసేమియా డేకేర్ సెంటర్ కన్వీనర్ కె.హరినారపరెడ్డి, ప్రధానదాత రమేష్‌రెడ్డి, సబ్‌క మిటీ సభ్యులు కల్లయ్య, నందనవనం సీతాలక్ష్మి, జమున, పసుపులేటి సాయికుమార్, షణ్ముఖ్, వైష్ణవి, రోటరీక్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, రొటేరియన్లు డాక్టర్ మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, గోపీకృష్ణ, రెడ్‌క్రాస్ సిబ్బంది బియస్ ప్రసాద్, ఐ.రాజశేఖర్, పద్మావతి, శేషమ్మ, వల్లూరమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొనదిన్నె గ్రామంలో ఎక్సైజ్‌దాడులు

**కావలి, డిసెంబర్03 ప్రభాతవార్త :** కావలి రూరల్‌మండలం కొనదిన్నెగ్రామంలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం విక్రయాలపై కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, పోలీసులు మంగళవారం ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జంపాని తిరుపతిస్వామి వద్దఉన్న 12 మద్యంసీసాలను స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో సిఐ శ్రీనివాసులుతోపాటు పిఅండ్ఈయస్ఐ యం.దేవిక, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరా జాచార్యుల ఆధ్వర్యంలో నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను అభిషేక కార్యక్రమాలను సాంప్ర దాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పం డువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తల సేవలు బాగు

**నెల్లూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం :** క్షేత్రస్థాయిలో గ్రామాల్లో కాలనీల్లో వ్యాధులను గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందేలా చేసి వారిని కోలుకునేలా చేస్తున్న ఆశా కార్యకర్తల సేవలు ఎనలేనివని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలి పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ నగర్, రైతు బజార్ రోడ్డు, అల్లీపురం తదితర ప్రాంతాల్లోని అర్బన్ పీహెచ్‌సీలలో జరిగిన ఆశా డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడారు. గర్భిణీలను సకాలంలో గుర్తించడం, వారికి పౌష్టికాహారం అందేలా చూడటం, టీబీ కేసులను గుర్తించడం, ఆరోగ్య సర్వేలలో కీలక పాత్ర పోషించడం లాంటి కార్యక్రమాలు ఆశా కార్యకర్తలు దిగ్విజయంగా చేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో టీబీ, హెచ్ఐవీ, లెప్రసీ, జబ్బుల నివారనకు కృషి చేయాలని పేర్కొన్నారు. తగు సూచనలు చేశారు. ఆయా కేంద్రాల్లో అక్కడి పీహెచ్‌సీ, యుపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషిచేయాలి



**కావలిరూరల్, డిసెంబర్03 ప్రభాతవార్త :** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషిచేయాలని లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, లోక్ అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి తెలియచేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ సూచనల మేరకు మంగళవారం కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దివ్యాంగులకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని ఎవరైనా దివ్యాంగులను దూషించినా, కించపరిచినా దివ్యాంగుల చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయని తెలియచేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలవద్ద దివ్యాంగులకోసం ర్యాంపులు ఏర్పాటుచేసి తక్షణమే వారి సమస్యలు పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని తెలియచేశారు. దివ్యాంగులకు ఉచితంగా న్యాయసేవలు అందుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు, రాజ, దివ్యాంగులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన



**వరికుంటపాడు,డిసెంబర్ 3,ప్రభాతవార్త :** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయశాఖ అధికారి వి. రవికుమార్ ,అలాగే సిబ్బంది పరిశీలించి రైతులకు తగిన సలహాలు,సూచనలు అందజేశారు. మండలంలోని జి.కొండారెడ్డిపల్లి, కొండ్రా జుపల్లి గ్రామాల్లో కోత దశలో ఉన్న వరి పైరు తో పాటు విరువూరు గ్రామంలో గత వారంలో నాటిన శనగ పంట దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు వ్యవసాయశాఖాధికారి వి.రవికుమార్ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పంట నష్టం వివరాలను సేకరించి,ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.వర్షాలు తగ్గిన తరువాత 13-0-45 పొటాషియం నైట్రేట్ ఒక కేజి శిలింద్రనాశిని మందును 400 మిల్లీ లీటర్లు ఒక ఎకరానికి నీటితో కలిపి పంటపై పిచికారి చేసుకున్నట్లయితే అధిక తేమ వలన వచ్చే తెగుళ్లను నివారించుకోవచ్చు అని తెలిపారు.

## గ్రురుకుల పాఠశాల ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



**బిట్రగుంట,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలులోని కప్పరాల తిప్ప వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా వీరాంజనేయ స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇటీవల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి బాలిక ప్రవళికను పాము కాటు వేయడం తెలిసిందే.దీంతో ఆయన గురుకుల పాఠశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం కూడా చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల



బాలికల పాఠశాలలో వసతులు మెరుగుపరిచి నాణ్యమైన విద్యని అందిస్తున్నామన్నారు.త్రాగునీటి శాశ్వత పరిష్కారంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.పాఠశాల ఆవరణంలో ఉన్న మురుగునీటి గుంటను తక్షణమే పూర్తి వేసి వర్షపు నీరు నిలవకుండా మెరక చేయిస్తానని చెప్పారు.దోమల బెడద విషక్రిములు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.తమ ప్రభుత్వంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని గురుకుల పాఠశాలలను అన్ని విధాల సౌకర్యాలు కల్పించి మెరుగైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు మండల టిడిపి కన్వీనర్ మాలె పాటి నాగేశ్వరరావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

